# బొమ్మల కథలకి జేజేలు!

ఉదయాన్నే -
మీరే ప్రాంతంలో వున్నా, నిద్రలేచి సూర్యుణ్ణి చూడండి!
అలాగే చూస్తూ వుండండి. చూస్తూ చూస్తూ మీ గురించి, మీ కుటుంబం
గురించి, మీ ఊరి గురించి, మీ సమాజం గురించి ఒక్కొక్కటిగా,
నింపాదిగా ఆలోచించండి.
మనకి సర్వం తెలిసిపోతుంది.
సృష్టి అంటే ఏమిటో, దాని అందచందాలేమిటో తెలిసిపోతుంది!
నిజం... ఒట్టు!

* * *

లోకం మీద తెరలు తెరలుగా విచ్చుకుంటున్న వెలుతుర్లో
కొమ్మల చివర విచ్చుకుంటున్న పూలని చూడండి. ఆ అనుభవం
ఎప్పటికీ 'ప్రథమంగానే వుంటుంది.
రమణ గారి రచనలూ, బాపు గారి బొమ్మలూ... అంతే!

* * *

తెలుగుదేశంలో బాపు గారి కన్నా ముందూ, ఆయన్తో బాటుగా
బొమ్మలు వేసిన బోలెడు మంది 'పురుషులు' వున్నా
'బొమ్మల కథలకి విశేష ప్రాచుర్యం తెచ్చిన 'పుణ్య పురుషుడు'
బాపు గారే! రమణ గారే!

* * *

అలనాటి నించీ ఇవ్వాల్టి వరకూ బాపు గారు వేసిన
బొమ్మల కథలన్నీ (దాదాపు) ఒక పుస్తకంగా వెలువరిస్తున్న
సాయి కి అభినందనలు! అందుకు అనుమతించి
సహకరించిన బాపు రమణ గార్లకి జేజేలు!